నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్
శనివారం
05 । జులై,2025

# స్వర్గీయ వంగవీటి మోహన రంగా అందరికీ ఆదర్శప్రాయులు

**దెందులూరు జులై 4 నవభూమి** పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పనిచేసి పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలం సొంతంగా ఇల్లు ఉండాలని లక్ష్యంతో పనిచేసిన స్వర్గీయ మాజీ మంత్రి కాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వంగవీటి మోహన రంగా నేటి తరానికి ఆదర్శప్రాయులని దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు, మహిళ నాయకురాలు కొఠారు లక్ష్మీ అన్నారు. శుక్రవారం దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక జనసేన నాయకులు గాలాయి గూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, గాలాయగూడెం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్‌గా గెలిచిన జనసేన నాయకులు పెద్ది శెట్టి నాని, స్టార్ దమ్ బిర్యాని హెూటల్ అధినేత జనసేన ముఖ్య నాయకులు పూజారి సీతారాం, పూజారి టాగూర్ లతో కలిసి వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పలువురు జనసేన, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు



# పొగాకు రైతులకి కన్నీళ్లు అడ్డుకట్ట వెయ్యండి

### రోజు రోజుకి తగ్గుతున్న పొగాకు ధరలు

### పొగాకు రైతులు ఆవేదన



**మద్రిపాడు-నవభూమిన్యూస్:** గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పొగాకు రైతులకి ధరలు నిరాసే పరిస్థితి ఏర్పడుతుందని ఈ ధరలు రోజురోజుకీ ధరలు తగ్గిస్తున్నారని ఈ విధంగా ఉంటే పొగాకు రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పొగాకు రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత సంవత్సరానికి కన్నా ఈ సంవత్సరం పొగాకు బ్యారని మీద సుమారు రెండు నుంచి మూడు లక్షలు ఖర్చు ఎక్కువైందని రైతులు వాపోతున్నారు ఒకపక్క ఉత్పత్తి ఖర్చు పెరిగినప్పటికీ రేట్లు తగ్గించడం చాలా బాధాకరమని అన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని పొగాకు రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన గూడూరి ఎరిక్షన్ బాబు



**మార్కాపురం-నవభూమి:** మార్కాపురంలో జల మిషన్ తాగునీటి పథకాన్ని ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్‌కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు .

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని అచ్చమ్మ తల్లికి వైసీపీ యువనేత ప్రత్యేక పూజలు



**దెందులూరు జులై 4 నవభూమి:** రాజన్న రాజ్యం కావాలంటే మళ్లీ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని అయేందుకు చల్లని తల్లిగా పేరుపొందిన గ్రామ దేవత అచ్చమ్మ తల్లి ఆశీస్సులు మాకు కావాలంటూ దెందులూరు మండలం గాలాయిగూడెం వైసీపీ యువనేత తోట అశోక్ ఆధ్వర్యంలో ఆయన యువసేన సభ్యులతో కలిసి అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా శాంతియుతంగా నిర్వహించే అన్ని నిరసన కార్యక్రమాలు విజయవంతం కావాలని తోట అశోక్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుకున్నారు. దెందులూరులో మళ్లీ కొఠారు అబ్బయ్య చౌదరి రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచి రాజన్న పాలన అందించాలని ఆయన కోరుకున్నారు

# పేద క్రీడాకారుడికి అండగా నిలిచినా వ్యక్తి

**ఎమ్మిగనూరు,జులై 04 (నవభూమి):** పేదింటి క్రీడాకారుడికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్న పరమేష్,పట్టణంలో శుక్రవారం జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జాతీయ స్థాయిలో ఆడిన ఫుడ్ బాల్ క్రీడాకారుడు ఈశ్వర్ పేదరికం అడ్డుగా మారడంతో వ్యాపార వేత్త పరమేష్ ఆ క్రీడాకారుడుకు తనవంతు సహాయం అందించి అండగా నిలిచాడు. ఫుడ్ బాల్ కిట్, ట్రావెల్ బాక్స్, బట్టలు అందించారు. అనంతరం పరమేష్ మాట్లాడుతూ తన కుమారుడు రవితేజ రోడ్డు ప్రమాదంలో మరణించడని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం కుమారుడు, పుట్టినరోజు, వర్ధంతి రోజు ఎదో ఒక సేవ కార్యక్రమం నిర్వహిస్తామని అందులో భాగంగా నేడు మూడో వర్ధంతి సందర్భంగా జాతీయ క్రీడాకారుడు ఈశ్వర్ కు పేద విద్యార్థి అని తెలుసుకొని తన వంతుగా ఈ కార్యక్రమం చేసాన్నారు.రానున్న రోజుల్లో మరెన్నో సేవ కార్యక్రమలు చెప్పడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో టీవీ9 విలేఖరి రామకృష్ణ,రామకృష్ణ నాయుడు అడ్వకేట్, సరతాజ్ నావాజ్,వంశీ కృష్ణ, సుభాన్, రాము, వంశీ, మల్లి క్రీడాకారులు పాల్గొన్నారు.



### ఏఎస్ఆర్ స్టేడియంలో ఘనంగా

# అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ

◆ ఏలూరు స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం

**దెందులూరు జులై 4 నవభూమి** ప్రాంగణంలో మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్టేడియం వాకర్స్,క్రీడాకారుల చిరకాల కోరిక అయిన శ్రీ అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ రాజుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని విశిష్ట అతిధులుగా విచ్చేసిన ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) వారి చేతుల మీదగా అంగరంగ వైభవంగా విగ్రహవిష్కరణ చేశారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వారి జీవితంలో ఎంత ప్రతిభసీలుగా ధైర్యానికి త్యాగానికి మారుపేరుగా తెలుగు వాళ్ళందరూ గర్వపడే ఆదర్శ జీవితం గడిపారని మనందరి జీవితాలు బాగుపడాలని ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారని వారిని అనుసరిస్తూ మంచి నేర్చుకోవాలని మన వంతు కర్తవ్యాన్ని నిర్ణయించుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ పిల్లలకు బుక్స్ అందజేశారు.వాకర్స్ సభ్యులు బ్లడ్డు డొనేట్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు,ఉన్నత అధికారులు,వాకర్స్ మిత్రులు మహిళా వాకర్ సభ్యులు,ఏ ఆర్ డి జి కే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఈ సందర్భంగా సీతారామరాజు గారికి



నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు పత్తిపాటి నాగ విఘ్నేశ్వర రావు,గౌరవ అధ్యక్షులు ఎస్ ఎం అక్బర్,జగదీష్ న్,జల్లా వీరభద్రరావు,విశ్వనాథ మాధవరావు,కొమ్మా నాగరాజు,జంపా సూర్యనారాయణ,ఏసుబాబు,ఎస్.కె సత్తార్,మహిళ వాకర్స్ అధ్యక్షురాలు మేరీ మాణిక్యం,సోషల్ వర్కర్ గొంతిన రామకృష్ణ,తుంపాల వెంకటేశ్వరరావు,నజీర్,జగదీశ్వరరావు,అచ్యుతరావు, బి.ఎస్.ఎన్.ఎల్ సాంబశివరావు,అధిక సంఖ్యలో వాకర్స్,మహిళా వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వాకర్స్ అధ్యక్షులు విగ్నేష్ కృతజ్ఞతలు తెలిపారు.

### దెందులూరు నియోజకవర్గం

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ సూపర్ సక్సెస్

◆ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తానే ఉంటాం

◆ పాల్గొన్న వేలాదిమంది వైసీపీ నాయకులు కార్యకర్తలు

**దెందులూరు జులై 4 నవభూమి** ఎన్నికల్లో ఏదో విధంగా గెలిచేందుకు తెలుగుదేశం కూటమి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ అమలు చేయలేని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా అమలు చేయలేదని చంద్రబాబు నాయుడు జీవితంలో అబద్ధం తప్ప నిజమే చెప్పడని వైసిపి ఎమ్మెల్సీ వైసీపీ కోఆర్డినేటర్ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం జిల్లా స్థాయి మరియు దెందులూరు నియోజకవర్గం విస్తృత సమావేశం బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో పెదవేగి మండలం కొండలరావు పాలెం లోని కొటారు అబ్బయ్య చౌదరి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటింటి కి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అంటూ హామీల బాండ్ ఇచ్చి మోసం చేశారని ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని సంపద సృష్టిస్తానని ఆయన జేబులు నింపుకునే మట్టి మాఫియా ఇసుక మాఫియా బ్రాందీ మాఫియా నిర్వహిస్తున్నారని అన్నారు. జనసేన సీజ్ ది షిప్ అన్నారు కానీ ఎక్కడ షిప్పు ఇప్పటికీ తెలియడం లేదని విమర్శించారు టిడిపి కూటమీ ప్రభుత్వం ఇదేవిధంగా వైసీపీ నాయకులు కార్యకర్తలపై కేసులు పెడితే తొందర్లోనే వైసిపి ఆధ్వర్యంలో చలో జైలు రోకో అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంతమందిని అరెస్ట్ చేస్తారో చూస్తామని కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అభయ చౌదరి మాట్లాడుతూ తాను కొల్లేరు ప్రజలకు గాని మరి ఎవరికైనా గాని ఒక్క రూపాయి కూడా బాకీ లేనని కొల్లేరుని అభివృద్ధి చేసింది తానేనని టిడిపి వారికి చిత్త శుద్ధి ఉంటే చర్చకు రావాలని తనపై లేనిపోని అబద్ధాలు చెప్పి తన ఇంటికి కొంతమంది టిడిపి వారిని గొడవలు చేసేందుకు దాడులు చేసేందుకు ఆస్తులు ధ్వంసం చేసేందుకు పంపించడం ధర్మం కాదని అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని తాను ఎప్పుడు గొడవలు కానీ మరే విధంగా గొడవలకు గాని అబద్ధ ప్రచారాలు చెప్పలేదని దెందులూరు నియోజకవర్గం శాంతియుతంగా ప్రశాంతంగా ఉండాలని కోరుకునేవాడిని వాటికి భంగం కలిగించవద్దని అబ్బాయి చౌదరి అన్నారు. కారుమూరి సునీల్ మాట్లాడుతూ చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చితో ఏమి చేయడం లేదని ప్రచారాలు మాత్రం రోజు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజ మాట్లాడుతూ నాలుగు సార్లు సీఎం అయినప్పటికీ ఇచ్చిన



మాట కట్టుబడని చంద్రబాబు నాయుడు ప్రజలందరి చెవిలో పువ్వు పెట్టారన్నారు ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉన్న ఉద్యోగాలు పీకేస్తున్నారని అన్నారు. తాసిల్దార్ వనజాక్షిపై దాడి చేసిన నాయకులను మీ ప్రభుత్వం ఎంకరేజ్ చేస్తుంటే విద్యావంతులు సేవ చేసే వారిని జగనన్న ఎంకరేజ్ చేస్తున్నారని అన్నారు వంకా రవీంద్ర మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలందరూ ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు దూల నాగేశ్వరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రశాంతంగా సమన్వయంతో శాంతియుతంగా నిరసన తెలుపుదామని రాబోయే కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కచ్చితంగా వస్తుందని అన్నారు వారు ఇచ్చిన 183 హామీలు అలాగే ఉన్నాయని వైసీపీ నాయకులు కార్యకర్తలపై కేసులు పెడుతూ ఇబ్బందులు పెట్టడం తప్ప వారు చేసింది ఏమీ లేదని అన్నారు ఒక్క సంవత్సరంలోనే టిడిపి కోటను ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత రావడం ఈ ప్రభుత్వానికే సాధ్యమని తెల్లం బాలరాజు, ఖమ్మంపాడు విజయరాజు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారుఅన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వైసీపీ కోఆర్డినేటర్ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కారు మూరి నాగేశ్వరరావు, దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, పుప్పాల వాసు బాబు, మామిడిపల్లి జయప్రకాష్, నౌడు వెంకటరమణ, కంబం పాటి విజయరాజు, వంకా రవీంద్ర, బందరు పరిశీలకులు గురునాథం రాజమండ్రి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, కారుమూరి సునీల్, వైసిపి దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని పెదవేగి మండలం వైసిపి అధ్యక్షుడు జానంపేట బాబు ఏలూరు రూరల్ మండలం అధ్యక్షులు తేరా ఆనంద్ పెదపాడు మండల వైసీపీ అధ్యక్షుడు అప్పన్న ప్రసాదు మండలాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలి

◆ శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలి

◆ అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం, జులై 04 నవభూమి** మతసామరస్యానికి అతీతంగా గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సింగనమల నియోజకవర్గం, నార్పల మండలం, గూగూడు కుళ్లయిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంజనేయస్వామి వారిని మరియు కుళ్లాయ స్వామిని ఎంపీ దర్శించుకోవడం జరిగింది.అనంతరం ఎంపీ మాట్లాడుతూ రాబోవు రెండు, మూడు రోజుల్లో భక్తులు సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నందువలన పోలీస్ డిపార్టుమెంటు వారు జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. భక్తులకు క్యూలైన్లో ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసుకోవాలన్నారు. భక్తులకు తగినభద్రత కల్పించి చక్కటి దర్శనాన్ని కల్పించాలని డిఎస్పికి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.క్యూలైన్ లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాధ్యత తీసుకోవాలని, సమస్యలు లేకుండా చూడాలని ఆలయ ఈవోకి తెలియజేశారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుని సందర్శించి దేవుడు దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా అవసరమైనటువంటి మందులను అందుబాటులో ఉంచాలని సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు- గూగూడులో పార్లమెంట్ నిధులతో ఏర్పాటు చేస్తున్న నూతన వాటర్ ప్లాంట్ ని స్థానిక అధికారులతో నాయకులు తో కలిసి సందర్శించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.క్యూలైన్ లో ఉన్నటువంటి చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు.భక్తులకు ఎటువంటి నీటి సమస్య లేకుండా త్రాగునీరు మరియు ఇతర అవసరాలకు నీటిని సరైన సమయంలో అందించాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలనే దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్యాన్ని మరింత జాగ్రత్తగా చూడాలని అధికారులందరితో సమావేశాన్ని నిర్వహించి గ్రామంలోనూ ఆలయ పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ, తహసీల్దార్, ఈవో శోభారాణి, ఇతర అధికారులు మరియు సిబ్బంది, స్థానిక నాయకులు, గూగూడు సర్పంచ్ రమణమ్మ, సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మిద్దెల నరసింహులు, రైల్వే బోర్డు మెంబెర్ శివ ప్రసాద్, మాజీ సర్పంచ్ రామాంజినేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# గాలాయి గూడెంలో ఘనంగా వంగవీటి రంగా జయంతి వేడుకలు

### గాలాయగూడెంలో వంగవీటి మోహన్ రంగాకు ఘననివాళులు





**దెందులూరు జులై 4 నవభూమి:** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్యమం చేసిన యోధుడు కాపులు అభివృద్ధి సంక్షేమానికి పోరాడిన దివంగత మాజీ మంత్రి కాపు ఉద్యమ వ్యవస్థాపక అధ్యక్షులు వంగవీటి మోహనరంగా అందరికీ ఆదర్శప్రాయులని గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు, కాపు సంక్షేమ సంఘం దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, పూజారి శ్రీనివాసరావు,తోట అశోక్.ఏనుగు రామకృష్ణ, దొరేపల్లి రమేష్, పెద్ది శెట్టి నాని ,పూజారి సీతారాం. పూజారి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం గాలాయ గూడెం గ్రామంలోని రంగా రాధా మిత్రమండలి కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులర్పించారు ఆయన పేదలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు పూజారి యుగంధర్ కొండపల్లి నరేంద్ర పెద్దిశెట్టి రవి, పూజారి టాగూర్, పలువురు కాపు సంఘం నాయకులు రంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం రాత్రి వంగవీటి మోహన్రంగా జయంతి సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పండ్లు రొట్లను గ్రామంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా రంగా రాధా మిత్రమండలి సభ్యులు గాలాయగూడెం కాపు సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు

# తాసిల్దార్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 128 జయంతి





**దెందులూరు జులై 4 నవభూమి**, దెందులూరు తాహసిల్దార్ వారి కార్యాలయము నందు శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్ర పటమునకు దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు, సదరు కార్యక్రమం నందు కార్యాలయ సిబ్బంది, వి.ఆర్.ఓ లు పాల్గోనియున్నారు

# వైసీపీ నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైసిపి నేత డిపిఆర్

**దెందులూరు జులై 4 నవభూమి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా అధికారంలోకి వస్తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు దూల నాగేశ్వరరావు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అభయ చౌదరి, పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. దెందులూరు గ్రామానికి చెందిన వైసీపీ యువనేత ధరణకోటి పోతురాజు , వైసీపీ యువనేత సీతంపేట శివారు కొమురేపల్లి గ్రామానికి చెందిన చటిమాల బాలకృష్ణ డిపిఆర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమావేశానికి వెళ్లి నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి మీటింగ్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## తాటిపాక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న ఆక్రమణలు తొలగించాలి:ఆర్డీవో కే మాధవి



**అమలాపురం జూలై 4 (నవభూమి ప్రతినిధి)** తాటిపాక (జంక్షన్) 4 రోడ్ల కూడలి లో వాహనాలు పాదచారులు రాకపోకలు సులభతరం గా కొనసాగేందుకు ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడేలా జంక్షన్ ను తీర్చిదిద్దాలని ప్రత్యే క కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆర్డీవో కె మాధవి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జిల్లా స్థాయి అధికారులతో కలిసి జంక్షన్ సుందరీక రణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ముందుగా కూడలి చుట్టు ప్రక్కల భూ ఆక్రమణలను గుర్తించి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచిం చారు. కళ తప్పిన కూడళ్లతో ఇంతకాలం బోసిపోయిన కూడళ్ళు అన్ని ఇప్పుడు అభివృద్ధికి కొత్త కళను రానున్న దన్నారు ఆహ్లాదకరమైన వాతావరణం ఆహ్వానం తోఎటుచూసినా పచ్చని మొక్కలు, మనసుకు హత్తుకునే చిత్రాలు, మై మరిచిపోయేలా సుందరీక రించాల్సి ఉందన్నారు.

రాత్రి వేళయితే మినుగురు లైట్ లా విద్యుత్ వెలుగులు క ళ్ళు జిగేల్ మనేలా ఏర్పాటు చేయాలన్నారు. కూడలిలో ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడేలా జంక్షన్ ను తీర్చిదిద్దాలన్నారు. అన్ని రకాల వాహనాల పాదచా రుల రాకపోకలకు ఇబ్బం దులు తలెత్తకుండా అనువు గా తీర్చిదిద్దాలన్నారు విశాలమైన రోడ్లు,ఆధునిక హంగు లతోకూడలిని సుందరీక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఇ బి రాము, జిల్లా రవాణా అధికారి డి శ్రీని వాసరావు, రాజోలు తాసిల్దార్ సిహెచ్ భాస్కర్, మామిడికుదురు తాసిల్దార్ పి సునీల్ కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నా రు.

## భాష్యంలో వనమహొత్సవం.. జయమహొత్సవం






**ఆదోని,జులై4(నవభూమి ప్రతినిధి):** ప్రపంచ పర్యావరణాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఆదోని భాష్యం వన్ బ్రాంచిలో శుక్రవారం వనమహొత్సవం జయమహొత్సవంగా జరిగింది. ఆదోని ఆర్టీవో శిశిరదీప్తి మొక్కలు నాటి వనమహొత్సవాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సురేంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన వనమహొత్సవ సభలో శిశిరదీప్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచే లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. పర్యావరణాన్ని రక్షించుకోవాలన్నా, స్వచ్ఛమైన గాలి పీల్చుకోవాలన్నా మొక్కలు నాటడం ఎంతో అవసరమన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసే ఈ నెలలోనే వనమహొత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు ప్రతి విద్యార్థి నడుం బిగించాలన్నారు. ప్రిన్సిపాల్ సురేంద్రబాబు మాట్లాడుతూ మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం కూడదన్నారు. ఎన్ని మొక్కలు నాటామన్నది కాదు ముఖ్యం ఎన్నింటిని సంరక్షించుకుంటున్నామన్నది ముఖ్యమన్నారు. భాష్యం క్రీడా ప్రాంగణంలో 500 మొక్కలను నాటించామన్నారు. అట తర్వాత పాఠశాల నుండి ఎన్టీఆర్ కూడలి మీదుగా భీమా సర్కిల్ వైపు వరకు విద్యార్థులు ర్యాలీ కొనసాగింది. "మొక్కలు నాటండి..పర్యావరణాన్ని రక్షించండి" అంటూ విద్యార్థుల నినాదాలతో ర్యాలీ కొనసాగింది. కాగా వనమహొత్సవ కార్యక్రమంలో ధ్రానోపాధ్యాయురాలు శిరీష, వైస్ ప్రిన్సిపాల్ భార్గవ్‌పవన్, ఉపాధ్యాయులు పాల్గన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక అయిన బండారు శ్రావణి, నల్ల ప్రవీణ్

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక



**కొత్తపేట నవభూమి:** స్వామి వివేకానంద యోగా ఆశ్రమం లో శిక్షణ పొందిన బండారు శ్రావణి ,నల్ల ప్రవీణ్ ఆరో తారీకు ఆదివారం అమలాపురం లో జరిగే యోగ పోటీలకు ఎంపికైనట్టు యోగా గురు శ్రీనివాస్ తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ ఏడాది పాలనలో జరిగిన అబివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**:ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం**



**పెద్దపంజాణి నవభూమిన్యూస్ జూలై 4:** పెద్దపంజాణి మండలం రాయల పేట పంచాయతీ లోని కుటుంబ సాధికార సారథులకు శిక్షణ ఇస్తున్న యూనిట్ ఇన్చార్జి, గ్రామ పార్టీ నాయకులు రాష్ట్ర పార్టీ మరియు మన శాసన సభ్యులు యన్.అమరనాథ్ రెడ్డి ఆదేశానుసారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో జరిగిన అబివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇంటింటికీ తిరిగి వారి అభిప్రాయాలను సమస్యలు తెలుసుకోవాలని కుటుంబ సాధికార సారథులకు శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాయలపేట తెలుగు దేశం పార్టీ నాయకులు,బూత్ కన్వీనర్లు,కో- కన్వీనర్లు, అధిక సంఖ్యలో కే ఎస్ .ఎస్ నిర్వాహకులు పాల్గొన్నారు

## పేద ప్రజల గుండెల్లో మోహనరంగాకు శాశ్వత స్థానం

**ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట నవభూమి:**బలహీనవర్గాలు, పేద ప్రజల గుండెల్లో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా చిరస్థాయిగా నిలిచి ఉంటారని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రంగా 78వ తన జయంతి సందర్భం గా మడికి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని శుక్రవారం ఆయన, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



### గోపన్నపాలెంలో సుపరిపాలనపై తొలి అడుగు

# సూపర్ సక్సెస్

◆ గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలతో కలిసి సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమం

**దెందులూరు జులై 4 నవభూమి** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అందించిన ఘనత తమ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దేనని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి అన్నారు. గోపన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో సుపరిపాలనపై తొలి అడుగు అనే కార్యక్రమాన్ని గోపన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింత సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ మారగాని సత్యనారాయణ, తెలుగు యువత నేత బొర్రా చందు, ఏనుగు కేబుల్ శీను, బజారు గణేషు, మాజీ ఎంపీటీసీ కొలంటీ భవాని ప్రసాద్, సాగునీటి వినియోగదాల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పర్యటించారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం దెందులూరు మండలం గోపన్న పాలెం పంచాయతీ వేగవరం గ్రామాన పర్యటిస్తూ ప్రజలకు ఇంటి వద్దకు వెళ్లి గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సుపరిపాలనను, అలాగే రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు స్వయంగా వివరించిన దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి గోపన్నపాలెం గ్రామ





తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు, తోట రామకృష్ణ భాజపా నాయకులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు లేక విద్య అందని ద్రాక్ష

◆ కుక్కునూరులో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు స్థానాలు భర్తీ చెయ్యాలి
◆ స్థానిక నిరోద్యోగులతో విద్యవాలంటీర్లను నియమించాలి
◆ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**కుక్కునూరు నవభూమి (విలేఖరి)జులై 4:** ఖాళీగా ఉపాధ్యాయులు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్.ఎఫ్.ఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కొలికపోగు లెనిన్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేయాలని ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ర్యాలీగా మండల విద్యశాఖ అధికారి కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి కో.ఆర్డనేటర్ పోతురాజుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా లేనిన్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అగమ్యగోచరంగా తయారైంది. పాఠశాలలో విద్యార్థులు సరిపడ ఉన్నా పాఠాలు బోధించేందుకు ఉపాధ్యాయులు లేకపోవడంతో.తమ చిన్నారుల చదువులు ఎలా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులంతా వేరే ప్రాంతాలకు బదిలీ చేసిన అధికారులు ఈ బదిలీ చేసిన స్థానాన్ని భర్తీ చేయకపోవడంతోనే ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని,కుక్కునూరు మండల వ్యాప్తంగా 32 ఎంపీపీఎస్, 11 ఎంపీయూపీఎస్,3 జెడ్పీహెచ్ఎస్ పాఠశా లలున్నాయి. ఈ పాఠశాలల్లో సుమారుగా ముడు వేలకు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఇక్కడి పాఠశాలల్లో దాదాపు అందరూ పేద విద్యార్థులే ఉంటారు.దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ కూడా ఎక్కువగానే ఉంటుంది.విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండే ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్య అందని ద్రాక్షగా మారిందని అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ని నియమించాల్సిన ప్రభుత్వం ఇక్కడి వారిని బదిలీ చేసేటప్పుడు ఆలోచించి నిర్ణయం తీసుకోని ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని అన్నారు.ఎస్.ఎఫ్.ఐ జిల్లా పూర్వ సహాయ కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతానికి ప్రాముఖ్యత నిచ్చి ఉద్యోగులను కేటాయించాల్సింది,పోయి ఇక్కడి వారిని బదిలీ చేసింది. ఏజెన్సీ ప్రాంతంపై నిర్లక్ష్యంతో కుక్కునూరు మండలం ఉపాధ్యాయులను







నియమించలేదని,ఇప్పటికే టీచర్ల బదిలీలు ముగిశాయి. మరలా డీఎస్సీ కౌన్సెలింగ్ ప్రక్రియ చేపడితే తప్ప ఉపాధ్యాయుల నియామకం జరగదు, కాబట్టి ప్రభుత్వం వెంటనే కౌన్సిలింగ్ చేపట్టి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు స్థానాలను భర్తీ చెయ్యాలని, అప్పటి వరకు స్థానికంగా ఉన్న నిరోద్యోగులను వాలంటిర్లుగా నియమించి విద్యార్థులకు విద్యను అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై.నాగేంద్రరావు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా పూర్వ సహాయ కార్యదర్శి యర్నం సాయికిరణ్,ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి వర్క లక్ష్మణ్,గంజి వరుణ్, పోతుల సత్యప్రవీణ్,ఏ.దిలీప్, మహేష్,జాహ్నవి,కార్తీక,అశ్విని,పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

### మార్గదర్శిగా నిలిచిన అనంతపురం

# ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె దగ్గుపాటి అశ్రిత

◆ సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి సమావేశం
◆ పీ4 చైర్మన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో సమావేశం
◆ 5651 కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రణాళిక

**అనంతపురం జూలై 04 నవభూమి** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి4 కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి ఆశ్రిత ముందుకొచ్చారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జూమ్ ద్వారా అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. %ూ%4 చైర్మన్ దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎమ్మార్వో హరికుమార్, ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ కమిషనర్ పావనితో పాటు పీ4బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సందేశాన్ని అంతా విన్నారు. తొలి జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 లోగో ఖరారు చేశారు. పంద్రాగస్టు నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఈ సమావేశంలోనే తాము 25 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు దగ్గుపాటి ఫౌండేషన్ ప్రకటించింది. 25 కుటుంబాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు తాము కృషి చేస్తామని దగ్గుపాటి ఆశ్రిత తెలిపారు. నగర






కమిషనర్ బాలస్వామితోపాటు పీ4 బృందం మొత్తం అభినందించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పీ-4 కార్యక్రమం అన్నది దేశంలో ఎక్కడా లేదని... పేద కుటుంబాలను ఉన్నత స్థానాలకు చేర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమం పై ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. పీ4ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా కమిటీలు వేసుకున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అనంతపురం నగరంలో 5651 కుటుంబాలను గుర్తించామని ఆ కుటుంబాలు అత్యంత నిరుపేద స్థితిలో ఉన్నాయన్నారు. ఈ కుటుంబాలకు చేయూతనిచ్చి ముందుకు నడిపించే విధంగా దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నగరంలో ఎక్కువగా విద్యాసంస్థలు, ఆస్పత్రులు, పరిశ్రమలు, హోటళ్లు ఎక్కువగా ఉన్నాయని ఇలాంటి వారు పీ4 కార్యక్రమంలో భాగస్వామ్యమై మార్గదర్శిగా నిలవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పీ4 అంటే కేవలం ఒక కుటుంబానికి ఆర్థిక సాయం చేయడమే కాదని.. ఆ కుటుంబాలకి అన్ని విధాలుగా అండగా ఉండి.. వారు ఉన్నతంగా రాణించే విధంగా సహకారం అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## జయ దుర్గ భవాని భజన మండలి ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ అమ్మవారికి ఆషాడం సారె బహూకరణ







**దెందులూరు జులై 4 నవభూమి:** ఆంధ్ర రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ మల్లేశ్వర స్వామి దేవస్థానం రెండవది.ఇంద్ర కీలాద్రి పై వెలసిన అమ్మవారికి భక్తులు నిత్యం కానుకల రూపంలో తమ కోరిన కోరికలను నెరవేర్చమని అమ్మవారి సమర్పించుకుంటారు.తెలుగు రాష్ట్రాల్లో అమ్మవారికి ఆషాడ మాస సారీ ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ నేపథ్యంలో జై దుర్గ భవాని భజన మండలి ఆధ్వర్యంలో యలకల శ్రీనివాస్ శైలజ దంపతులు అమ్మవారికి మంగళ వాయిద్యాలు నడుమ, వేదమంత్రాలతో అమ్మవారి నామస్మరణ,సంకీర్తనలతో ఘనంగా అమ్మవారికి ఆషాడం సారి బహుకరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారు తమ ఆరాధ్య దైవం అని తమ భజన మండలి తరపున ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి సంవత్సరం ఆషాడ మాసం సారీ సమర్పిస్తూ అమ్మవారి దీక్షలో మహిళలకు వస్త్రాలు బహుకరణ కార్యక్రమాలను నిర్వహిస్తామని, అంతేకాకుండా నిత్యం అన్నదాన కార్యక్రమం జై దుర్గ భవాని భజన మండలి తరపున భజన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి రుత్తుల లలిత కుమారి, కృష్ణకుమారి,మారుతి, నారాయణతో పాటు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**అనంత పురం జూలై04 నవభూమి:** జాయింట్ కలెక్టర్ జిల్లా గ్రంథాలయ ఇంచార్జ్ శివ నారాయణ శర్మ అనంతపురం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ అనంతపురం వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయము అనంతపురం నందు శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యదర్శి పి.రమా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఒక మహో జ్వలశక్తి ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీ కొన్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ లైబ్రరీయన్ పి. కమ్మన్న అసిస్టెంట్ లైబ్రరీ యన్ డి. గోవిందు, జూనియర్ అసిస్టెంట్ రామాంజనమ్మ , గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## తడి చెత్త - పొడి చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమంలో ఎంపిడిఓ బాలాజీ

**పెద్దపంజాణి నవ భూమి న్యూస్ జూలై 4:** పెద్దపంజాణి మండలం కేంద్ర పరిధిలో చెత్త పొడి చెత్త సేకరణ పై శుక్రవారం ఉదయం మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ బసవరాజకండ్రిగలో ఎంపీడీవో బాలాజీ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రభుత్వం వారు పంపిణీ చేసిన బుట్టల్లో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చెత్త సేకరణ కార్మికులకు అందజేయాలని సూచించారు. తద్వారా ఇంటితోపాటు గ్రామం కూడా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. అలాగే ఆరుబయట మలవిసర్జన చేయరాదని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు జరుపుకోవటం సంతోష దాయకం



**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్న ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, గ్రామ సభ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి అని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న చెత్త సమస్యను, సరిగ్గా పని చేయని వీధి లైట్ల సమస్యలను వెంటనే నివృత్తి చేయాలి అని పంచాయతీ సిబ్బందికి తెలియ జేశారు. స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గ్రామ సభలో వారి చిత్ర పటానికి టీడీపీ యూనిట్ ఇన్చార్జి మాడా శ్రీనివాసరావు , టీడీపీ గ్రామ ఇన్చార్జి మునిపల్లె చిన్న , సెక్రెటరీ షాహినా లతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి జోహార్లు అర్పించారు. గ్రామస్తులు అందరికీ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర అల్లూరి సీతారామరాజు జయంతి శుభా కాంక్షలు తెలియ జేశారు. పంచాయతీని శుభ్రంగా ఉంచుటకు గ్రీన్ అంబాసిడర్ లకు వీధులను శుభ్రపరిచే సామాగ్రిని మరియు కిట్స్ ను అందించటం జరిగింది.గ్రామంలో సచివాలయం స్థాపించినప్పటి నుండి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి గ్రామస్తులకు ఎన్నో సేవలు అందించి బదిలీలలో భాగంగా వేరే ప్రాంతాలకు వెళ్తున్న సచివాలయ సిబ్బందికి గ్రామస్తులు అందరి తరపున ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు హృదయపూర్వక ధన్యవాదాలు , అభినందనలు తెలియ జేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ షేక్ షాహిన, పంచాయతీ వార్డు మేంబర్ తాండ్ర పద్మావతి, టీడీపీ యూనిట్ ఇన్చార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, నర్రవుల బ్రహ్మయ్య, మర్రి బాలరాజు, సాయిని రాంబాబు, పెదబాబు, సచివాలయం సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం







**కాశినాయన జులై 04 (నవభూమి)** హిందూ ముస్లింల మతసామరస్యానికి ప్రతీక జరుపుకునే పండుగ మొహర్రం అని పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు తెలిపారు. కలసపాడు మండలం ఎగువ రామపురం గ్రామం నందు నూతన పునర్మించిన పీర్ల చావిడిని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు మాట్లాడుతూ పూర్వకాలం నుంచి హిందూ ముస్లింలు కుల మతాలకతీతంగా జరుపుకునే మొహరం పర్వదినానికి గ్రామాల్లో ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. హిందూ ముస్లింలు బాయి . . బాయి . . అంటూ మొహరం పర్వదినంలో పాల్గొని పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ముస్లింలకు సంబంధించి ఏ పర్వదినానికి లేనివిధంగా మొహరం (పీర్ల పండుగ) ల్లో హిందువులు పెద్ద ఎత్తున పాల్గొనడం ప్రతీకగా నిలుస్తుందన్నారు. హిందువులు ముస్లింలు కలిసి భారీ ఖర్చుతో అత్యంత సుందరంగా నూతన పున నిర్మించినందుకు గ్రామంలోని ప్రజలను అభినందించారు. శుక్రవారం ఎగువ రామపురం కమిటీ ఆధ్వర్యంలో కందూరును (గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు) చుట్టుపక్కల గ్రామస్తుల అందరు నూతన పున నిర్మించిన పీర్ల చావిడిని చూడటానికి అధిక సంఖ్యలో వచ్చినటువంటి ప్రజలకు బోజన వసతిని కల్పించారు. గ్రామములో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు పీర్ల పండగను ఘనంగా జరుపుకోవాలన్నారు. గ్రామస్తులు ప్రతి గుడి దగ్గర సి సి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 7 వ తేది చిన్న సర్గస్, 8 వ తేది పగలు సర్గస్, 9 వ తేది పెద్ద సర్గస్ 10 వ తేది పీర్లు నీళ్లలోకి వెళ్తాయి అని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలస పాడు ఎస్సై , తిమోతి , పోలీసు సిబ్బంది , టిడిపి నాయకులు బాసిరెడ్డి వీర రెడ్డి , నాయబ్ రసూల్ , ( మాజీ డీలర్ ) నాయబ్ (మాజీ ఆర్మీ) , టిడిపి సీనియర్ నాయకుడు యంకరెడ్డి పీర్ల చావిడి కమిటీ సభ్యులు , చలపతి, వైఎస్సార్ పార్టీ నాయకులు , అనిల్ రెడ్డి , బాసిరెడ్డి మధు సుధన్ రెడ్డి , తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి ప్రధాన లక్ష్యం ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే ఆనందరావు

**ఉప్పలగుప్తం-నవభూమి:** ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మునుముందు చేయబోయే సంక్షేమాని, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు..ఇంటింటికి తెలుగుదేశండోర్ టూ డోర్ క్యాంపైనింగ్ లో భాగంగా ఉప్పలగుప్తం మండలం, యాస్.యానాం గ్రామంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు, మాజీ జడ్పీటిసి దేశం శెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి అయితాబత్తుల రాజశేఖర్, ఉలిశెట్టి దొరబాబు, పలచోల్ల బుజ్జి, అయితా బత్తుల అజయ్ సింగ్, దేంగేటి చిట్టిబాబు, పలప్రోలు పోతురాజు, నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, పందు వెంకటేశ్వరరావు, చీకట్ల ఏసుబాబు, పేయ్యాల దుర్గారావు, మధుర శ్రీను మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# ఘనంగా మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు

◆ బాపట్ల జిల్లాకు రోశయ్య పేరు పెట్టాలని డిమాండ్ ◆ డిసిసీ అధ్యక్షుడు షేక్ సైదా

**ఒంగోలు, జూలై 4 (నవభూమి)** బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొణిజేటి రోశయ్య 93వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా హాజరై, రోశయ్య సేవలను గుర్తు చేస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డిసిసీ అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ, రోశయ్య తన రాజకీయ జీవితంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన గౌరవాన్ని పొందారని పేర్కొన్నారు. ఆయన్ను రాజకీయాల్లో నిష్కళంకుడిగా, సేవాధారతంతో ముందుకెళ్లిన నాయకుడిగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.బాపట్ల జిల్లాకు రోశయ్య పేరు పెట్టాలన్న డిమాండ్‌ను షేక్ సైదా ప్రస్తావించారు. “కొనసీమకు అంబేద్కర్ పేరు, నెల్లూరుకు పొట్టి శ్రీరాములు, కడపకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేర్లు పెట్టినట్టు, వేమూరులో జన్మించిన మహానీయుడు రోశయ్య పేరు బాపట్ల జిల్లాకు ఇవ్వాలి,” అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఒంగోలు బాబుజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న రోశయ్య విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెన్, లైటింగ్ తొలగించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. వీటిని తిరిగి ఏర్పాటు చేయకపోతే, కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నాగాంజనేయులు చేపట్టిన మౌన దీక్షకు సంఘీభావంగా డిసిసీ అధ్యక్షుడు షేక్ సైదా, పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిత్యం ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడుతుందన్న దృఢనమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కైపు వెంకట కృష్ణారెడ్డి, గోరంట్ల కోటేశ్వరరావు, తెలగతోటి సుధీర్ వర్మ, ఇరిగినేని వెంకట నరసయ్య, బొద్దు సతీష్, షేక్ మహబూబ్ వలి, ఈమని కోటేశ్వరరావు, వత్సవాయి శ్రీనివాసరాజు, కందుల కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.






## వంగవీటి మోహన రంగా చిరస్మరణీయుడు

### రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి:** స్వర్గీయ వంగవీటి మోహన రంగా 78 వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణం భీమావారి పాలెంలో ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అఖండమైన ప్రజాదరణ కలిగి, పేదల పెన్నిధిగాను బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగానూ వెలుగొందిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా ప్రజా నాయకుడుగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు అనటంలో ఎలాంటి సందేహం లేదు అని తాండ్ర సాంబశివరావు తెలియజేశారు.విజయవాడ ప్రాంతంలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్త పేద ప్రజల కోసం వంగవీటి మోహన రంగా చేసిన పోరాటాలు అనిర్వచనీయం అని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరాహార దీక్ష చేస్తూ స్వార్ధపరుల చేతిలో ప్రాణాలు ఒదిలిన మహెూన్నతమైన మహా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని గుర్తు చేసుకున్నారు. అంతటి ప్రజాదరణ కలిగిన నేత కేవలం 41 సంవత్సరాల వయసుకే కొంత మంది దుర్మార్గుల చేతిలో నిరాయుధుడు గా నిస్సహాయ స్థితిలో మరణించటం చాలా బాధాకరం అని శోకతప్త హృదయంతో తన బాధను వ్యక్త పరిచారు. నేటికి వంగవీటి మోహన రంగా అనుచరులు ఆయన ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజల కోసం పాటు పడటం అభినందనీయం అని కొనియాడారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు చాపల సుబ్రహ్మణ్యం, సుంకర శేషగిరిరావు, పసుపులేటి ప్రసాద్, తాడివాక రుక్మధర రావు మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం ఉదయం మన్యం వీరుడు, తెల్ల దొరల గుండెల్లో దడ పుట్టించిన ఆదివాసీ హక్కుల పరిరక్షకుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మునిసిపల్ కమిషనర్ జీ.రఘునాథ రెడ్డి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. వారితోపాటు చీరాల మునిసిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్ ,అద్దంకి మునిసిపల్ కమిషనర్ .డి.రవీంద్ర పూల మాలలతో నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ జి.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో బ్రిటీష్ వారికి సింహస్వప్నంగా నిలిచిన గొప్ప పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. మన్యంలో పోరాట వీరులను తీర్చిదిద్ది, బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నా ఘన నివాళులు అర్పిస్తున్నానన్నారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం పునరంకితం అవుదాం అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి.లక్ష్మయ్య , మున్సిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.కృష్ణారెడ్డి, ఆర్ఐ ఇమామ్ పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా జయంతి



**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని 20వ వార్డు భీమవారిపాలెం తెలుగుదేశం పార్టీ సాధికారిక కమిటీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాపట్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిట్టా ప్రమీల రాణి పాల్గొని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, క్లస్టర్ ఫైవ్ ఇంచార్జ్ శీలం శ్రీనివాస్ కుమార్, వార్డు ప్రధాన కార్యదర్శి అందెల మల్లేశ్వరరావు (మల్లి), వార్డ్ గౌరవ అధ్యక్షులు దేగల ప్రసాద్, కోళ్ళపూడి శివరామకృష్ణ, కోళ్ళపూడి సీతారామాంజనేయ ప్రసాద్ (బుల్లిబాబు), గుగ్గిళం లక్ష్మీనారాయణ, గెల్లి దిలీప్ కుమార్, కావటి బాజీ సత్యేంద్ర తదితరులు పాల్గొని వంగవీటి మోహన రంగా కు ఘన నివాళులు అర్పించారు.

## కోసిగిలో భారీ వర్షం,ఉప్పొంగిన వంకలు

### నిలిచిపోయిన వాహనాలు



**కోసిగి జులై4 (నవభూమి):** మండల కేంద్రమైన కోసిగి శుక్రవారం సాయంకాలం గంట పాటు కుండపోతు వర్షం కురిసింది . దీంతో వర్షం దాటికి కోసిగి, హల్వి రోడ్డులో ఉన్న చాప వంక పొంగి పొర్లు తుండడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది.దీంతో.కోసిగి నుండి ఉరుకుంద కు కోసిగి నుండి హాల్వి కి వెళ్లే వాహనాలు రెండు వైపులా రోడ్డుపై ఆగిపోయాయి. వంక భారీగా రావడంతో గంటన్నర సేపు ఆర్టీసీ బస్సులు మరియు ఇతర వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి, దీంతో ప్రయాణికులు మరియు రైతులు ఇబ్బందులు పడ్డారు. ద్విచక్ర వాహనం దారులు నీటి ప్రభావంలోనే మనుషుల సాయంతో వంకను ఇబ్బందికరంగా దాటడం జరిగింది.అయితే వంక నీటి ప్రభావం తగ్గిన అనంతరం యధావిధిగా వాహనాలు వెళ్లడం జరిగింది.

## కందుకూరులో టీబీ ముక్త్ భారత్ అభియాన్



**కోసిగి.జులై4 (నవభూమి)** కోసిగి మండల పరిధిలో కందుకూరు గ్రామంలో శుక్రవారం నాడు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజలకు టిబి వ్యాధి పట్ల అవగాహన చేయడం జరిగింది. టిబి వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు.. డాట్స్ పద్ధతిలో మందులు తీసుకుంటే కచ్చితంగా నయమవుతుందన్నారు .ఈ కార్యక్రమానికి ఆదోని క్షయ పర్యవేక్షకులు స్వరూప్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు , ఎమ్ ఎల్ హెచ్ పి గీత ,ఏ ఎన్ ఎం నాగలక్ష్మి, ఆశాలు ,అంగన్వాడి టీచర్లు, సివిల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, గ్రామ ప్రజలు హాజరైనారు. షుగర్ వ్యాధి ,బీపీ వాళ్లు, మందు తాగే వాళ్ళు, పొగ తాగే వాళ్లకు టీ బి వ్యాధి వచ్చే అవకాశం ఉంది .కావున ముందు జాగ్రత్తగా రెండు వారాల నుంచి దగ్గు ఉంటే, క్షయ అని అనుమానించి, గళ్ళ పరీక్ష చేయించుకొని ,ఆరు నెలలు మాత్రలు మింగితే టి.బి పూర్తిగా నయమవుతుంది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కోసిగి.జులై4 (నవభూమి)** మండల కేంద్రమైన కోసిగి లోని గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న అబ్బ ఆంజనేయ మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం నాయకులు పల్లెపాడు రామిరెడ్డి ఆయనకు నివాళ్లుఅర్పించారు. అబ్బ ఆంజనేయ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని,ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు అయన తెలిపారు .కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల కోసం 5,వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఇందులో తెలుగుదేశం నాయకులు వక్రాణి వెంకటేష్, తోవి రామకృష్ణ, నాడిగేని చిన తాయన్న,గాలేం వీరేష్, తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.మృతి చెందిన కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.



## దళిత గిరిజన జెఎసి సభను జయప్రదం చేయాలి

### దళిత గిరిజన సంఘాల జేఏసీ బద్వేల్ ప్రధాన కార్యదర్శి బాలస్వామి



**కాశినాయన జులై 04 (నవభూమి)** బద్వేలు రెవిన్యూ డివిజన్ పరిధిలో ని పోరుమామిళ్ళ , కాశినాయన, బి. కోడూరు, కలసపాడుమండలాలలో ఎస్.సి., ఎస్.టి., బి.సి. మైనారిటీ దళితుల భూ సమస్యలు,దాడులు, అత్యాచారాల నిరోధక చట్టం అమ లు కొరకు దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 5 వతేది జరిగే సమావేశంలో దళిత గిరిజన,బిసి, మైనారిటీ వర్గాలు పాల్గొని జయప్ర దం చేయాలని దళితగిరిజనజేఏసీ బద్వేలుడివిజన్ ఆధ్యక్షులుముత్యా ల ప్రసాద్ రావు, (ప్రధాన కార్యదర్శి) గుడిమె బాలస్వామి లు పిలుపుని చ్చారు. శనివారం పోరుమామిళ్ళ అంబేద్కర్ భవనంలో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించ డం జరుగుతుందన్నారు. అనంత రం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలితో వెళ్ళి తహశీల్దార్ కి వినతి పత్రం సమర్పణ చేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## అల్లూరి సీతారామ రాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### నేటి యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల - నవభూమి :** అల్లూరి సీతారామ రాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు. మన్యం వీరుడు అల్లూరి సీతా రామ రాజు జయంతిని పురస్కరించుకుని జులై 4న శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహెూజ్వల శక్తి, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు. విశాఖపట్నం జిల్లా పాండ్రంగి గ్రామంలో సూర్యనారాయణమ్మ, వెంకటరామరాజు దంపతులకు 1897 జూలై 4 న సీతారామరాజు జన్మించాడని తెలిపారు. చిన్నప్పటి నుండి సీతారామరాజులో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు అలవడినాయన్నారు. భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడన్నారు. ఆయన పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యమని, అతని వీరోచిత సాహసకృత్యాలకు స్థానిక ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు అనే బిరుదులను ఇచ్చారన్నారు. బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటిమీద కునుకులేకుండా చేసినాడన్నారు. విప్లవాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసిస్తుండడంతో ప్రాణత్యాగానికి సిద్దపడి లొంగిపోయి ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచారని తెలిపారు. నేటి యువత అల్లూరి సీతారామ రాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మంచివైపు నిలబడుతూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ పి.విజయసారథి, జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అల్లూరి సీతారామరాజు పాత్ర చిరస్మరణీయమైనది

### బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి

**బాపట్ల - నవభూమి :** స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అల్లూరి సీతారామరాజు పాత్ర చిరస్మరణీయమైనదని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగిన అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తన చిన్ననాటనే స్వాతంత్ర్య విపాసను పెంపొందించుకొని యువతరం ప్రతినిధిగా సాయుధ పోరాటం ద్వారా మాత్రమే స్వాతంత్రం సిద్ధిస్తుందని భావించి ప్రాణాలకు తెగించి బ్రిటిష్ వారిని ఎదుర్కొన్న సాహస వీరుడని తెలిపారు. అపారమైన దేశభక్తితో నాటి తరం యువతరకు ఆదర్శప్రాయుడైనాడని, అక్షర జ్ఞానం లేని గిరిజనులలో ఆలోచనలను రేకెత్తించి వారిలో చైతన్యం పాదుకొల్పిన మహనీయుడని కొనియాడారు. యువత ఆయన ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకొని జాతి మనుగడకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.



# పోలీస్ కుటుంబాలకు అండగా వుంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎళ్లవేళల సిద్ధంగా ఉంటాం

**బాపట్ల – నవభూమి :** పోలీస్ కుటుంబాలకు అండగా వుంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎళ్లవేళల సిద్ధంగా ఉంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కానిస్టేబుల్ బిల్లా రమేష్ సతీమణి జెమినికి ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ చెక్కులను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. కానిస్టేబుల్ బిల్లా రమేష్ 2009 బ్యాచ్‌కు చెందినవారు. బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించేవారు. 2025 ఏప్రిల్ 7వ తేదీన ఆయన మృతిచెందారు. అతడి సతీమణి జెమినికి విడో ఫండ్ రూ.50,000/- , ఫ్లాగ్ ఫండ్ రూ.25,000/-ల చెక్కులను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. వారికి ఉన్న సమస్యలు, వారి పిల్లల చదువు తదితర విషయాలపై జిల్లా ఎస్పీ ఆరా తీశారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వహించే సిబ్బంది మరణించడం బాధాకరమని పేర్కొన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీసు శాఖ అండగా నిలుస్తుందని, ఏ సమస్య వచ్చినా, ఏ సహాయం అవసరమైనా తక్షణమే స్పందించి సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆమెకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది నిర్వర్తించిన విధులు, వారు చూపిన చొరవ అమూల్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ బి సెక్షన్ సూపరింటెండెంట్ కే. రాధిక, ఇతర డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.



## సామాజిక సింహం, పేద వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా జయంతి

**కాశినాయన జులై 04 ( నవభూమి)** పూర్వాని పట్టణంలోని రాయలసీవ సమిత ఆధ్వర్యంలో సామాజిక సింహం , పేద వర్గాల ఆశ జ్యోతి , స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా, శుక్రవారం రచయిత టీచర్ బొల్లు రామ్మోహన్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మనసు దోచుకున్న వ్యక్తి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆయన చూపిన తెగువ, పరాక్రమాలతో పాపులారిటీ వంగవీటి మోహనరంగా ఎంతో సాధించారు. అలనాడు సమాజానికి చేసిన సేవలు సామాజిక న్యాయంగా నిలిచాయి చరిత్ర ముంగిట అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసేవాసమితి అధ్యక్షులు రుద్రవరం వెంకటేశ్వర్లు , మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు కృషి చేసిన వారిలో ఆయనకు ఎవరు సాటి లేరని కొనియాడారు. అలాగే ఉపాధ్యక్షుడు గాజుల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఆయన జీవిత చరిత్రను భావితరాల పిల్లలకు పాఠశాలలో పుస్తక రూపంలో తెలియజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరియు పొన్న బోయిన నరేష్ బాబు మాట్లాడుతూ అన్యాయాలను దుర్మార్గాలను ఎదిరించడంలో వంగవీటి మోహనరంగా ఇప్పటి యువతరానికి ఆదర్శంగా నిలిచాడు అన్నారు . కార్యక్రమంలో, అభిమానులు గోదారి వీరభద్ర, రాళ్లపల్లి మల్లీ, కొవ్వూరు గురుప్రసాద్, నాని, ప్రసాద్, కిరణ్ పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్, ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభించిన పయ్యావుల కేశవ్

**ఉరవకొండ నవభూమి** 05బితేదిన శనివారం మధ్యాహ్నం 2గంటలకు విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గ్రామంలో కొత్తగా నిర్మించబడిన విద్యుత్ సబ్ స్టేషన్ మరియు ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభించి అలాగే విడపనకల్లుటు గడేకల్లు బిటిబి బిరోడ్డుకు భూమి పూజ చేయనున్నారు కావున విడపనకల్లు మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మరియు గడేకల్లు గ్రామబి బిప్రజలు టిడిపి కార్యకర్తలుబి బినాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయవలసిందిగా కోరుతున్నాముబి

## శాకాంబరీదేవిగా వాసవి మాత



**మాడుగుల జులై 5 నవభూమి** మాడుగుల : మండలం లోని జంపిన గ్రామం లో ఆషాడ మాసం తొలి శుక్రవారం పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారు శాకాంబరీ దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమాన్ని కింతలి , గాధిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు ఆకుకూరలు పళ్ళు తదితర వాటితో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.అనంతరం అమ్మవారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధికంగా పాల్గొన్నారు.

## మాడుగులలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**మాడుగుల జులై 5 నవభూమి** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఆధ్వర్యం లో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం లో అల్లూరి సీతారామరాజు చేసిన పోరాట పటిమ లను , మన్యం ప్రజలు హక్కులు కోసం చేసిన ఉద్యమాన్ని విద్యార్దులకు వివరించారు. ప్రతి ఒక్కరు అల్లూరి సీతారామరాజు నీ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి మరొకరికి గాయాలు



**కోసిగి.జులై 4 (నవభూమి)** కోసిగి గ్రామ సమీపంలో కోసిగు ఆదోని రహదారిలో శుక్రవారం నాడు సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని జంపాపురం గ్రామానికి చెందిన చేన్న బసవ(25) అనే వ్యక్తి తీవ్ర గాయలై అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి బసవరాజు కు గాయాలు అయ్యాయి.జంపాపురం గ్రామం నుండి మోటార్ సైకిల్ పై కోసిగి మీదుగా కౌతాళం మండలం బాపురం గ్రామానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ట్రాకర్ ను తప్పించ బోయి అదుపుతప్పి గుంతలో పడడంతో చెన్న బసువకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయాడు.గాయాలైన బసవరాజును 108 లో చికిస్తాకై అదోనికి తరలించారు.మృతునికి గంగోత్రి భార్య ఉంది.పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతులకు ఉచిత కృత్రిమ కాళ్ళు పంపిణీ
- జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ





**అనంతపురం ,జూలై 4 నవభూమి** సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చెన్నైకు చెందిన ఫ్రీడమ్ ట్రస్ట్ సంస్థ అధినేత డాక్టర్ సుందర్ మరియు ట్రస్ట్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, సేవేక్స్ టెక్నాలజీస్ సంస్థ అధినేత శ్రీమతి లతా జోషి, ముంబై వారి సౌజన్య సహకారాలతో అర్హులుగా గుర్తించిన 195 మందికి సుమారు రూ .25 లక్షల విలువ కలిగిన కృత్రిమ కాళ్లు మరియు చేతి కర్రలు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది నిరుపేదలు వివిధ కారణాలతో విభిన్న ప్రతిభావంతులు గా ఉంటారని అలాంటి వారిని ప్రస్తుత దాతలు మానవతా విలువలతో సేవా దృక్పథంతో ఒక్కొక్క కృత్రిమ కాలు ఖరీదు రూ.12,000/- కలిగిన వాటిని ఉదారభావంగా ఉచితంగా అందజేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని , సాటి మనుషుల కష్టాలను గుర్తించి వారిని తమవంతుగా ఆదుకున్నప్పుడే జీవితానికి ఒక సార్థకత లభిస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇలాంటి సేవ తత్పరత కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు పెంపొందించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. అనేక ప్రాంతాలలో ఎటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు దాతలను జాయింట్ కలెక్టర్ అభినందించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు ఉచిత కృత్రిమ కాళ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోలా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన విభిన్నప్రతిభావంతుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బాపట్ల కలెక్టర్ జె.వెంకట మురళికి

# సీఎం చంద్రబాబు అభినందనలు



**బాపట్ల -నవభూమి :** పి4 అమలులో బాపట్ల జిల్లా కలెక్టర్ ప్రణాళిక,సమష్టిగా అధికారుల పనితీరు చాలా బాగుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.పి4 అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు,ప్రజాప్రతినిధులతో శుక్రవారం రాజధాని అమరావతి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వీక్షణ సమావేశం నిర్వహించారు.బాపట్ల జిల్లాలో 62,388 బంగారు కుటుంబాలు ఉంటే 44,920 కుటుంబాలను 3,528 మంది మార్గదర్శిలకు దత్తత ఇవ్వడంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశంసించారు.బంగారు కుటుంబాలను 72 శాతం అనుసంధానించడం అభినందనీయమన్నారు. మిగిలిన 17వేల కుటుంబాలను మార్గదర్శిలకు దత్తత ఇవ్వాలని ఆయన అన్నారు. బాపట్లలోని ఎన్ఆర్ఐలు, ఎన్ఆర్ఏలు, ఆ జిల్లాలో నడిచే కంపెనీల యజమానులను మార్గదర్శిలుగా చేర్చి దత్తత ఇవ్వడం సంతోషదాయకమన్నారు. బాపట్ల జిల్లా యంత్రాంగం సమష్టి కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు బాపట్ల జిల్లాను స్ఫూర్తిగా తీసుకోవాలని సీఎం సూచించారు. ఆగస్టు 15వ తేదీ నాటికి రాష్ట్రాల్లోని 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శిలు దత్తత తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యం అన్నారు. వారిని పేదరికం నుంచి బయటికి తెచ్చే బాధ్యత మార్గదర్శులు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ పేరుతో విజన్ డాక్యుమెంటరీ చేసుకున్నామన్నారు. నిరుపేద కుటుంబాలకు సరైన సమయంలో, సరైన నిర్ణయాలు, సహకారం అందించడమే మన బాధ్యత అన్నారు. అంతర్జాతీయ బహుళజాతి కంపెనీలను సైతం అనుసంధానిస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలన, సంపద సృష్టించడం వంటి ఆలోచనలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పనిచేస్తున్నామని వివరించారు.పి4 విధానంలో బంగారు కుటుంబాలకు చేయూతనందిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. 44,920 కుటుంబాలను దత్తత తీసుకోగా, ఇప్పటికే 13 కుటుంబాలకు జీవనోపాధి కల్పించామన్నారు. సమాజంలో బాగా పనిచేసే ఎన్జీవోలను అనుసంధానించాం. మీ సూచనలతో జిల్లా యంత్రాంగం స్ఫూర్తిగా పనిచేస్తుందన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలు నియమించామన్నారు. తద్వారా ఆ కుటుంబాలలోని వారికి నైపుణ్యాలు, కెరియర్ గైడెన్స్ వంటి సేవలు అందిస్తున్నామన్నారు. ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి కి కలెక్టర్ వివరించారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి సిపిఓ షాలేమ్ రాజు, డి ఆర్ డి ఎ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా తదితరులు హాజరయ్యారు.



# ఏడాదిలో ఒక్క పింఛన్ కూడా ఇవ్వకుండా విమర్శలా

### వైసిపి దివ్యాంగులు భాగం జిల్లా అధ్యక్షుడు చల్ల రామయ్య




**బాపట్ల – నవభూమి :** టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికాలం గడుస్తున్న రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా పింఛన్ ఇవ్వకుండా కాలయాపన చేసిన చేతకాని ప్రభుత్వం కూటమిదే అని వైసిపి దివ్యాంగులు భాగం జిల్లా అధ్యక్షుడు చల్లారామయ్య విమర్శించారు.వైసీపీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాపట్ల 9వ వార్డులో దివ్యాంగురాలు బోయిన శివమ్మ కూతురుకు ప్రభుత్వ ఉద్యోగం ఉండగా నాడు ప్రభుత్వంలో ఆమెకు పింఛనును నిలిపియడం జరిగిందని తెలియజేశారు.ఆనాడు గ్రామ సచివాలయంలో దివ్యాంగురాల్కైన బోయిన శివమ్మ ఆమె కూతురి పేరును తన రేషన్ కార్డులో నుంచి తొలగించి మళ్లీ అర్హురాలిగా పింఛను దరఖాస్తు చేసుకున్నదని నేడు కూడా ఆమె పేరు సెలక్షన్ లిస్టులో ఉన్నదని తెలిపారు.కూటమిలోని నాయకులు చెప్పిన మాటలను విని వాస్తవాలు తెలియకుండా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిపై నిరాధారమైన ఆరోపణలు చేయటాన్ని ఖండిస్తున్నామని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం వచ్చి రాష్ట్రంలో ఉన్న వికలాంగులకు మళ్ళీ సదరం సర్టిఫికెట్లని ప్రభుత్వాసుపత్రి చుట్టూ తిప్పుతూ అనేక ఇబ్బందులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన వార్డు సచివాలయంలో రాష్ట్రంలో ఉన్న అర్హులైన వికలాంగులు వృద్ధులు 50 సంవత్సరాలు నిండిన వారు వార్డు సచివాలయంలో దరఖాస్తు పెట్టుకున్నా కూడా కొత్త పింఛన్ ఒక్కటైనా మంజూరు చేశారా అని ఎమ్మెల్యే నరేంద్రవర్మను ప్రశ్నించారు. దివ్యాంగురాలు శివమ్మకు కూడా పింఛను త్వరగా రావాలంటే కూటమి ప్రభుత్వం నుంచే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని చల్లా రామయ్య డిమాండ్ చేశారు.మాజీ సీఎం జగనన్న ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేశారని రామయ్య గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ దివ్యాంగుల విభాగం అధ్యక్షురాలు మల్లెల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

### వాస్తవాలు తెలుసుకోకుండా

# విమర్శలు చేయటం హేయమైన చర్య

**బాపట్ల – నవభూమి :** ప్రజల్లోకి వెళ్లినప్పుడు వారు చెప్పిన వాటిపై వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శలు చేయటం చాలా హేయమైన చర్య అని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆరోపించారు.కోన చాంబర్లో శుక్రవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కొద్దిరోజుల క్రితం పట్టణంలోని 9వ వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో బోయన శివమ్మ అనే మహిళ పార్టీ మారలేదన్న అక్కసుతో పెన్షన్ తీసి వేసారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన వర్మ మాట్లాడడం జరిగినదన్నారు.కానీ వాస్తవ పరిస్థితి చూస్తే ఆ మహిళకు ఒక కూతురు( బోయిన శిరీష) ఒక కొడుకు ఉన్నారు.నాడు జగనన్న ప్రభుత్వ హయాంలో ఆమె కూతురుకు టీచర్ ఉద్యోగం వచ్చిందన్నారు.టీచర్ ఉద్యోగం రావడంతో గవర్నమెంట్ నిబంధనల ప్రకారం పెన్షన్ ఆగిపోయింది,ఇది అసలు వాస్తవ పరిస్థితి,వాస్తవాలు తెలుసుకోకుండా బాపట్ల ఎమ్మెల్యే నోటికి ఏది వస్తే అది మాట్లాడడం కరెక్ట్ కాదన్నారు.మరి కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న ఆ మహిళకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పెన్షన్ ఎందుకు ఇప్పించలేకపోయారో సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు.ఇలా ప్రజల్లోకి వెళ్ళినప్పుడు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజలు ఎక్కడ నిలదీస్తారు అని అభద్రతాభావంతో ప్రతిపక్షం మీద ఆరోపణలు చేస్తూ కాలాన్ని వెల్లబుచ్చుతున్నారని ఆయన విమర్శించారు.ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని దీనికి కచ్చితంగా ప్రజలే బుద్ధి చెప్తారు అన్నారు.



## త్రో బాల్ ఆటలో గోల్డ్ మెడల్ సాధించిన ప్రహర్షిత



**అనంతపురం.జూలై04 నవభూమి** త్రోబాల్ ఆటలో నందు గోల్డ్ మెడల్ సాధించిన ప్రహర్షిత ది వెరీడియన్ ఎకోల్ స్కూల్ నందు జరిగిన ఇంటర్ హౌస్ కాంపిటీషన్ నందు అదే స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న ప్రముఖ బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది చంద్రాచెర్ల హరి కుమార్తె మట్టా ప్రహర్షిత సాయి జగదీష్ కు త్రోబాల్ ఆట లో అత్యంత ప్రతిభ కనబరచడం వలన ప్రథమ బహుమతిగా గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం వారు అభినందిస్తూ భవిష్యత్తులో వేరీడియన్ ఎకోల్ స్కూల్ కు మంచి పేరు తీసుకురావడంతోపాటు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, జులై 04 నవభూమి** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సాయంత్రం జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి/ డిఎల్ఎన్సి సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం ఒక మండలం నుంచి ఒక డాటెడ్ ల్యాండ్స్, ఒక 22ఏ కేసులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 19 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, అందులో 4 ఆమోదించగా, 13 తిరస్కరించగా, 2 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి 1 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, ఆ కేసుని పునః పరిశీలించాలన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేరు ద్వారా 300 క్యూ సెక్కుల నీరు విడుదల



**మాడుగుల జులై 5 నవభూమి** మాడుగుల : మండలం లోని జాలంపల్లి పెద్దేరు జలాశయం లో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలాశయం లోకి వరద నీరు అధికంగా చేరుతుంది. అప్రమత్తమైన జలాశయ అధికారులు శుక్రవారం తెల్లవారుజామున 300 క్యూ సెక్కుల నీటిని స్పిల్వే ద్వారా విడుదల చేసినట్లు జలాశయ ఏఈ సుధాకర్ రెడ్డి శుక్రవారం ఉదయం తెలిపారు. జలాశయ నీటిమట్టం 137 మీటర్లు కాగా వర్షాల కారణంగా 136.45 మీటర్లకు నీటిమట్టం చేరింది.కావున నీటిని దిగువకు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

## బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి బిగ్ షాక్

**కాశినాయన జులై 04 (నవ భూమి)** పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సమన్వయకర్త రితీష్ రెడ్డి అన్నారు.శుక్రవారం కాశినాయన మండలం లోని సావిశెట్టిపల్లె గ్రామం లో సూపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు స్థానిక నాయకులు ఘనా స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయ లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలనేదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి వర్గీయులు వైసీపీ నుండి టిడిపిలోకి 30 కుటుంబాలను కండువా కప్పి ఆహ్వానించారు. దీంతో బద్వేల్ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డికి బిగ్ షాక్ తగిలిందని చెప్పుకోవచ్చు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచే వైసీపీ నుండి టిడిపిలోకి చేరాడం జరిగిందని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రతి నాయకుడు కార్యకర్త ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో గ్రామాలు ఎటువంటి అభివృద్ధి చెందలేదు అన్నారు. ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి గ్రామంలో టీడీపీ జెండాలు ఎగరవెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



